**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.14-12-2017.**

## ట్రాఫిక్ హోమ్‌గార్డు విదులకు ఆటంకం కలిగించిన నిందితునకు జైలుశిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.128/2017 సెక్షన్ 332 ఐ.పి.సి** కేసులో నిందితుడునైన కొత్తపేటకు చెందిన జామి కిరణ్ రెడ్డి (19)కు ఈ రోజు అనగా ది.14.12.2017న మూడవ అదనపు మెట్రోపాలిటన్ మెజస్ట్రేట్ కోర్టు వారు నిందితునకు రెండు నెలలు జైలు శిక్ష విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, టూట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హోమ్‌గార్డుగా పని చేస్తున్న ఈడే వీర వెంకట శివాజి హెచ్.జి-505, ది.01.05.2017వ తేది సాయంత్ర సమయంలో రాఘవయ్యాపార్కు సమీపంలోని సత్యసాయి హోటల్‌వద్ద ట్రాఫిక్ విదులు నిర్వహిస్తుండగా సాయంత్రం 18.45 గంటలకు ఒక వ్యక్తి రాఘవయ్యాపార్క్ వద్ద మిక్చెర్ బండి పెట్టుకుని జీవించు వ్యక్తి ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న శివాజి వద్దకు వచ్చి రాఘవయ్యాపార్కు బస్‌స్టాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు గొడవ పడుతున్నారు వచ్చేపోయే వాహనాలకు ఆటంకం కలిగిస్తున్నారాని చెప్పగా వెంటనే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న శివాజి వారివద్దకు వెళ్ళి గొడవ పడుచున్న ఇద్దరు వ్యక్తులను ఆపటానికి ప్రయత్నించగా వారిద్దరు హోమ్ గార్డు శివాజిని వారించి చేతులతో నెట్టివేయగా శివాజి డివైడర్‌పై పడగా చేతికి కాలికి గోకుడు గాయాలైనాయి అంతట హోమ్‌గార్డు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీ డి.రామకుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన్ కొత్తపేటకు చెందిన జామి కిరణ్ రెడ్డి (19)పై నేరం ఒప్పుకున్నందున, ఈ కేసులో సి.యమ్.ఎస్ సహకారంతో, ముద్దాయికి మూడవ అదనపు మెట్రోపాలిటన్ మెజస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ఈ రోజు అనగా ది.14.12.2017న నిందితునకు రెండు నెలలు జైలు శిక్ష విదించడం జరిగింది.

---xx---